



"ఎక్కడనుంచి అండీ ఉత్తరం."

"ఆ! మీ పెద్దమ్మగారికి ఎక్కువగా ఉందట!"

"సరే...ఇదా... ఇంతమాత్రానికే ఆఫీసుపని వదిలేసి వచ్చారన్నమాట..."

"బాగుండే, ఆవిడ నీకోసం కలవరిస్తోందని, నిన్ను వెంటనే రమ్మనమని ఆయన వ్రాస్తే..."

"ఊ...ఎప్పుడూ ఎక్కువగానే ఉందనటమూ..... తేపా వెళ్లటమూ......మళ్ళీ గండం గడిచి ఒడ్డున పడ్డదనుకుంటూండటమూను" అంది విసుగ్గా భర్త తెచ్చిన ఉత్తరం చదువుతూ లక్ష్మి.

"సరే...బాగా ఉంది. మరి వెయ్యో... రెండు వేలో, రెండెకరాలో ఆవిడ దగ్గఱి నుంచి వచ్చేటప్పుడు ఈ మాత్రం శ్రమకే." అని ఇంకో ఏమో అనబోతున్న భర్తను ఆపి, పక్క భాగంలో ఉన్న ఇల్లాలు తమ సంభాషణల నెప్పుడూ అత్యంత కుతూహలంతో విన ప్రయత్నిస్తుందనేమాట గుర్తుకు తెచ్చుకొని, లక్ష్మి విసుగుస్వరాన్ని తక్షణం గాద్గదికంగా మార్చి ఇలా అంది.

"డబ్బు..డబ్బు...అంటూ చెప్పడూను. వెయ్యి అయితేం...రెండు వేలైతేం...ఎవడికి కావాలి? చెట్టుఅంత మనిషే పోతే ఈ వేలూ, పదివేలూ ఎందుకు? నన్ను పెంచి పెద్దజేసింది మా పెద్దమ్మ!" అని ఇంచుమించు ఏడుస్తూ, "మీరు హోటలు భోజనం చేసి ఎలా నెట్టుతారా అనిగాని లేకపోతే నేనే వెళ్లి ఉపచారం చెయ్యాల్సినదాన్ని...పైపెచ్చు....కందిరీగల్లాగా ఈ నలుగురు పల్లలూను. కాపురానికి వచ్చి పదేళ్లన్నా కాలేదు." అని అంది.

"దబ్బున కానియ్యి పని మరి...శెలవు పెట్టి వచ్చా...సాయంకాలం రైలు దాటితే...మళ్లీ" అని లక్ష్మిపతి గబగబా సామాన్లగదిలోకి వెళ్లాడు.

* * *

అతి కష్టంమీద కొంతసేపటికి పెద్దమ్మ లక్ష్మిని గుర్తుపట్టింది. కాని, నోట మాట రాలేదు. లక్ష్మి నలుగురి పిల్లల్ని పక్కన పెట్టుకొని, కన్నీళ్లు ఏకధాటిగా కారుస్తూ రోగిచేతులు నిమురుతోంది. తను కిందటిసారి వచ్చి చూసివెళ్లినప్పుడు రోగిమెడలో నున్న ఆభరణాలు ఇప్పుడు లేవు. చేతుల కొక్కొక్క గాజుమటుకే ఉన్నయ్. వ్యాధిగ్రస్తురాలి యాతనకన్న వీటి ఆజాకీ ముఖ్యమైందిలక్ష్మికి. కొంచెం నిరుత్సాహం కూడా కలిగింది.

ఇంట్లోకి పోయి లోపల నలుమూలలా

---

తో కేకవేసింది. జానకి తలుపు తీసేసరికి శేషాద్రి అక్కడ వున్నాడు. భర్తనీ, కొడుకునీ చూసేసరికి జానికి అపరిమితానందంతో ఇవతలికి వచ్చి, కొడుకుని ఎత్తుకుని, హృదయాని కదుముకొంది. తరువాత, తను చేసిన తప్పులన్నింటినీ క్షమించమని భర్తపాదాలమీద వ్రాలింది. ★

చూసింది. రైలువెళ్లిపోయిన ప్లాటుఫారంలా ఉంది ఇల్లు. ఎక్కడా ఏమీ సామాను కన్పించదు.

భోజనాలయాక ఒంటరిగా పెట్టెలగదిలోకి వెళ్లింది. గదితలుపు గడియ వేసుకుంది. ఎవరైనా వచ్చినా బట్ట కట్టుకుంటున్నానని చెప్పవచ్చు. సామాన్లూ, గుండిగెలు, కళాయిలు లేకపోతే ఏం? బట్టల పెట్టెలుంటే చాలు. వాటిల్లోనే నగలూ ఉంటయ్. పెద్దతండ్రికి వేవీమీ మనస్సుకు పట్టవని, తనకోసమే పెద్దమ్మ నగలూ, నాణ్యాలూ, సిల్కుచీరెలూ ఎవరికీ తెలియకుండా ఈమూల పెట్టెల్లో దాచి ఉంచుతుందని లక్ష్మికి తెలుసు. మెల్లగా పెట్టెలపై గుడ్డలను తీసింది. కాని, తెఱచి చూసేటప్పటికి, లక్ష్మి రెండుకళ్లూ నిలువుగుడ్లు వేసినయ్. ఇత్తడి మట్టెలూ, చినిగిన పాత బట్టలూ, ఇంకా అలాంటి పాత వేవో ఉన్నయ్.

లక్ష్మికి ముచ్చెమటలు పోసినయ్. కళ్లవెంట నీళ్లుకూడా వచ్చినయ్. రోషంతో మగ్గింది. తలుపులు తీయగానే, వంట-అది చేస్తూ, ఇల్లు కనిపెట్టున్న ముసలిచుట్టం కనబడి కంగారుపడ్డది. భర్తను చాటుకు పిలిచింది.

గదిలోంచి తిరిగివచ్చే లక్ష్మిముఖం వెండి బంగారాలతో, పట్టునెక్కొ నెమిక్కలతో కలకలలాడుతూ పున్నమాకాశంలా ఉంటుందనుకొన్న లక్ష్మిపతి వెలవెలబోతూ, పాలిపోతున్న భార్యముఖమూ, కళ్లూ చూసి అన్నాడు.

"రైలుఖర్చులు దండగేనా!"

"అంతా నెయ్యిజారిపోయాక వచ్చాం" అంది లక్ష్మి. స్వంతఇంట్లో కన్నం వేసి దొంగలు అన్నీ ఎత్తుకుపోయిన ఆసామిలా ఉంది లక్ష్మి.

"అప్పుడే దిగులు పడకు...ప్రయత్నించినకొద్దీ ఫలం అన్నారు." అని తారకమంత్రం ఉపదేశించి మెల్లగా వసారాలోకి వెళ్లాడు భర్త.

* * *

పొలంనుంచి తిరిగివచ్చిన పెద్దతండ్రివద్ద గంటసేపు కూర్చొని పెద్దమ్మనుగురించి వాపోయింది లక్ష్మి. వ్రాసినదే తడవుగా ఎప్పటికప్పుడిలా ఏమీ వ్యయ పయాస అనుకోకుండా ఈ కూతురు, అల్లుడు వస్తూండటం సంతానంలేని పెద్దతండ్రికి ఎంతో తృప్తిగా ఉంది.

"కాస్త...ఎక్కువచేస్తే చాలు...పదేపదే నీకోసం కలవరిస్తుంది. వేరే రామనామస్మరణ లేదు." అన్నాడు.

"మా అమ్మకన్నా, ఆవిడను నే నెఱుగను. నాకు పెద్దమ్మే అమ్మమ్మ; నాన్నా. ఇంతకీ దేవుడు ఆమెను మహాబాధ పెట్టున్నాడు. ఎన్నాళ్లనుంచి తీసుకుంటోంది! ఈసారి మాటకూడా పోయింది. బహుశ ఒకరోజు, రెండురోజులు తప్ప మన దగ్గర ఉండే అదృష్టం లేదు." అంది లక్ష్మి, ఊ అంటే వచ్చే కన్నీళ్లతో.

దుఃఖంతో చింతాక్రాంతుడైన పెద్దతండ్రి కొలదిసేపయాక మెల్లగా ఆరంభించాడు.

"మొన్న బస్తీనుంచి వైద్యుడిని పిలిపించాను. ఇంకా ఇలాగే కొన్నాళ్లీడుస్తుందన్నాడు. లక్ష్మి అందుకుంది.

"వాళ్లు అలాగేఅంటూఉంటారు. ప్రాణి పోయేదాకా వచ్చినంతవరకూ వకుక్కుంటూ ఉండామనే వాళ్లకు. ఇలా ఆశ చూపెడుతూ ఉంటేనేగాని, వైద్యం చేయించరని వాళ్లకు తెలుసు." అని లక్ష్మి రోగికీ, చావుకూ మధ్య నిలబడ్డ డాక్టరునింకా ఏమేమో ఆడిబోస్తుంటేగా, ఒక పొడుంపట్టు పట్టి పెద్దతండ్రి అన్నాడు.

"అది కాదే... అమ్మాయి. మీకు త్తరం వ్రాసేనాడున్న స్థితికి ఇవ్వాళ మీకు చూపందుతుం దనుకోలేదు. ఇక ఇప్పుడిప్పుడే ఫరవాలేదు. ఇంక నెలనాళ్లు తీసుకుంటుంది."

లక్ష్మికి మింగుడుపడలేదు. చివరిమాటలతో ఆమెకు పూర్తి నైరాశ్యం కలిగింది. కొంతసేపు మౌనంగా ఉండి, కంఠం పెగుల్చుకొని పెద్దతండ్రితో అంది.

"వంటిపై ఒక్క నగ లేదు.....పని వాళ్లూ..., వాళ్లూ...వీళ్లూ..... తిరుగుతూ ఉండే ఇల్లు."

లక్ష్మి అభిప్రాయం తెలుసుకోటానికి పెద్దతండ్రి కెక్కువసేపు పట్టలేదు.

"అదంతా మా తమ్ముడి భార్యే చూస్తోంది. మా ఆవిడ,అది జీవకాజీవులు." అన్నాడు. కూతురికి ధైర్యం చెప్తూ. లక్ష్మికి పరాభవం పూర్తయింది.

"అమ్మకు తెలుసా!" అని అడిగింది.

"ఎందుకు తెలియదూ? అయినా దానికిప్పుడు మతి సరిగా ఉండటంలేదు."

కాసేపయాక లక్ష్మి అంది.

"ఎంతో అవస్థపడితేగాని వారికి సెలవు దొరకలేదు....రేపు బయలుదేరుతాం.... పెద్దనాన్నా!"

"అదేమిటే ఈవారంలో దత్తత చేసుకోబోతుంటే, నువ్వు వెళ్తానంటా వేమిటే. మా తమ్ముడి కొడుకును దత్తత కొప్పుకున్నారు." అన్నాడు పెద్దతండ్రి.

లక్ష్మి నిర్ఘాంతపోయింది. ముఖాన నెత్తురుచుక్క లేదు. వంచిన తల పైకెత్తలేదు. తన ఇద్దరు మగపిల్లలూ ఎందుకూ కొఱగాకుండా పోయారు!

పెద్దతండ్రి మళ్లీ ప్రారంభించాడు.

"బాగా ఉంది. ఇదంతా నేను నిర్వహించలేను. పొద్దున ఏదోవంటలూ, వాటిని గురించి మాట ఎత్తితే ఇక అవన్నీ నన్నడగవద్దు మా అమ్మాయి వచ్చింది ఇక అంతా దాన్నే అడగండి అని చెప్పాను. అతనికి సెలవు లేకపోతే మళ్లీ ఆరోజుకు వస్తాడు." అని పెద్దతండ్రి కూతురి జవాబుకోసం ఎదురు చూడకుండా సంధ్యాకాలం కేసి మాని మెల్లగా లేచాడు.

లక్ష్మి కేమీ తోచలేదు. ఉన్నట్టుండి పిడుగులాంటి వార్తను ఎంతో తాపీగా వినిపించాడు పెద్దతండ్రి. మంచంలో పడి తీసుకుంటూ, మాట్లాడటానికికూడా ఓపిక లేనట్టున్న పెద్దమ్మ ఎంతసేపూ గుడ్లప్పగించి చూస్తుందిగాని, ఈ విషయం చెప్పదేం? ఎంత రహస్యంగా తన కళ్లలో కారం కొట్టారు...కాదు నోట్లో మన్ను. బయలుదేరేప్పుడు నలుగురు పిల్లలని చీదరించుకుంది. కాని, దత్తుడే అని ఆశిస్తుండే పెద్దమ్మ పెద్దమ్మ అని తాను ఎగబడటమే కాని, తనపై పెద్దమ్మ కేమీ లేదు. ఎక్కువ చేసిందన్నప్పుడల్లా, ఎంతో దూరాభారాన ఉన్నా, బోలెడంత డబ్బు రైలువాళ్ల మొహాన పోసి, వంగోనీ, సంచోనీ ప్రయాణం చేసి, వారితోసహా వస్తూండటమూను, చివరకు సత్కారం బాగానే జరిగింది.

జబ్బలు జారి కూర్చున్న లక్ష్మి అలాగే నేలకంటుకుపోయింది. ఆకాశమంతా ఉరుములూ, మెఱుపులూ చేసి పెద్దతండ్రి— ఆహా! ఎంత అమాయకుడులా ఉంటాడు! పెళ్లాం మతిపోయేదాకా ఊరుకొన్నాడు. ఇప్పుడు అంతా తమ్ముడి కప్పజెప్పుతున్నాడు—చెఱువుకు వెళ్లాడు. భర్త షికారంటూ వెళ్లి ఇంకా రాలేదు.

ఎలాగైతేం లేచి, రోగిగదిలోకి వెళ్లింది. అక్కడ ఎవ్వరూ లేరు. ఇంట్లో వంటా— అదిమాస్తున్న ముసలామె ఎక్కడో దొడ్లో పనిదానిమీద గొంతు చించుకుంటోంది. రోగిని రెండు మూడు సార్లు పిలిచింది లక్ష్మి. కాని, సమాధానం రాలేదు. దగ్గరకు వెళ్ళింది. ఉలిక్కిపడి లేచి, రోగి ఏమిటో వినీ వినబడకుండా మూలిగింది.

"నే నే...అమ్మా...కుడి చేతి గాజు ఏమైందో అని చూస్తున్నాను." అంది లక్ష్మి.

గుమ్మంలో అడుగుల అలికిడి అయింది. దత్తుని తల్లి వస్తూంది. తడబాటు తగ్గించుకుంటూ లక్ష్మి, "ఏది...ఆ పనిమనిషి...

ఇంకా నయం...ఒక” అని ఇంకా ఏమో అనబోతుండగా, రోగి తోడుకోడలూ, దత్తుని తల్లి అయిన రామమ్మ, “ఏమిటే అమ్మాయి...ఏమిటే” అని ఆతురతగా అడిగింది.

“ఇంకా ఏమిటేమిటి పిన్నీ...నిక్షేపం లాంటి గాజును పట్టుకుపోయింది...ఏది పనిమనిషి” అంటూ గబగబా దొడ్లోకి వెళ్ళింది లక్ష్మి.

రామమ్మ రోగిచేతులు చూసింది. ఒక్క చేతికే ఉంది గాజు. పనిమనిషి చాలా నమ్మకమైంది.

“అక్కయ్యా...గాజేది?” అని మెల్లగ అడిగింది రోగిని. రోగి మాట్లాడలేదు.

తోడుకోడలు మళ్ళీ అడిగింది.

ఈసారి రోగిపెదవులపైన నీరసంగా మందహాసం కన్పడ్డది.

రామమ్మ అనుకొంది.

“మతా...పాడా...ఎంత తల బద్దలు కొట్టుకున్నా ‘ఊ’ లేదు. ‘ఆ’ లేదు. ఇంతవరకూ ఏమీ పోయినయ్యని వినలేదు. ఏముంది ఇలా మతిలేక ఉంటే, ఎవరో ఒకళ్లు.” అని మెల్లగా, రెండోచేతి కున్న గాజును తీసింది.

ఈసారి రోగి పెదవులపై నీరసంగా నవ్వు కన్పించింది. “ఏమిటక్కయ్యా!” అని వెంటనే అడిగింది రామమ్మ. అక్కయ్య మాట్లాడలేదు. మతి ఉంటేగా!

దొడ్లో లక్ష్మికి, పనిమనిషికి హోరాహోరి యుద్ధమైంది. పనిమనిషి ఒప్పుకోలేదు. కావాలంటే వళ్లంతా సోదా చేసుకోమంది. ఈమాట అనగానే లక్ష్మి కంగారుపడ్డది. అనటమే కాదు. పనిమనిషి ఏమిటి కొస్తా దులిపింది. లక్ష్మికిష్టం లేదు. తను మెల్లగా పమిటి సర్దుకొని, “నీతా...జాతా...నీతో తగాదా పెట్టుకోటం నాదే బుద్ధితక్కువ...ఆ రామమ్మగారే నీ భరతం పట్టిస్తుంది లే.” అని సామాన్లన్న గదిలోకి వెళ్ళిపోయింది.

వెనక అడుగుల అలికిడి అయినట్లై కంగారుపడ్డది. కాని ఎవరూ గదిలోకి రాలేదు. ఏవరో సావిట్లోంచి వెళ్తున్నారు. రోగి ఉన్న గదిలో అడుగు పెట్టుతూ “పిన్నీ” అని పిలిచింది లక్ష్మి. కాని పిన్ని లేదు. రోగి గుండెమీద చెయ్యి పెట్టుకుని నిద్రపోతోంది.

లక్ష్మి దగ్గరకు వెళ్ళి చూసింది. రెండో చేతికీ గాజు లేదు.

“పిన్ని ఎప్పుడు వెళ్ళిందమ్మా!” అని రోగి నడిగింది.

రోగి మాట్లాడలేదు. ఆమె పెదవులపై అదే నీరస మందహాసం కన్పించింది.

ఒకటికి రెండుసార్లు లక్ష్మి పిన్నిపై మెటికలు విరిచింది. అసలెందుకని ఊరుకుంటోంది గాని, లేకపోతే చేతబడికూడా చేయించగలుగుతాను. పిత్తిన ముత్తైదులా ఉంటూ, అమాయకుడైన బావగారిని వలలో వేసుకొని, అక్కయ్యను మతిలేనిదాన్ని చేసి, కొడుకును దత్తత కేర్పాటు చేసి కులుకుతోంది. దీనికీ రోజులు దగ్గరే పడినయ్.

* * * *

లక్ష్మీపతి ఒంటరిగా బస్తీకి బయలుదేరాడు. పరిస్థితులు విషమంగానే ఉన్నా, భార్య ఒక్కత్తే నిర్వహించుకోగలిగిన సమర్థురాలనే నమ్మకం అతనికి ఉంది. వెళ్తూ, లోపలగా తీసుకువెళ్ళి చెవిలో ఊదాడు.

“తొందరపడి దెబ్బలాడి నచ్చేసేవు. కలహంతో లాభం లేదు. నిదానించినకొద్దీ లాభం...చిక్కినంతవరకే దక్కించుకోవాలి...బయల్దేరేముందు మటుకు నాకు వ్రాయి. వచ్చి తీసుకువెళ్తా.”

అసలిప్పుడు తాను చేసే పిల్ల గుమాస్తాగిరీమీదకన్న ఇక్కడ భార్య ఇక చూపించబోయే చేతివాటితనంమీదే లక్ష్మీపతికి ఎక్కువ గౌరవమూ, ఆశ, నమ్మకమూ ఉన్నయ్. ఉన్న రెండు రోజుల్లోనే భార్య సమర్థత, దీక్ష అతనికి నచ్చినయ్. మృత్యువును పట్టి లాగిన బంగారుగాజును సుభద్రం చేసిన పెట్టెతోసహా వెళ్లాడు.

రైలు మాంచి వేగంతో వెళ్తున్నా, అతని మనస్సు వెనకనే ఉంది.

* * * *

బాజాబజంత్రీలు మోగుతున్నయ్. ఇల్లంతా చుట్టపక్కాలతో కోలాహలంగా ఉంది. దత్తపుత్రుడు కొత్తబట్టల్లో బెదిరినట్టుగా ఉన్నాడు. ఒక్క దెబ్బతో ఏభయ్ ఎకరాల పొలాని హస్తగతం చేసుకుంటున్నామనే సంతోషంతో రామమ్మముఖం కలకలలాడుతుంది. అందరితో కళ్లూ దత్తుని తండ్రిమీదకన్న, తల్లైన రామమ్మగారిపైనే ఉన్నయ్. ఇప్పుడామే యజమానురాలు. ఎవరైనా ఆమె దగ్గరకు వెళ్ళితే, “అంతా మా అమ్మాయిని లక్ష్మిని అడగండి...” అని అంటోంది.

లోపల మంట వెయ్యినాల్కలు జాపి మండుతున్నా, ఇంచుమించు ప్రాణం తోడుకుపోతున్నా పైకిమటుకు ఉత్సాహంగా, సంతోషంగా అంతా నిర్వహిస్తోంది లక్ష్మి. కాని, తలుపుచాటున మద్దెలచప్పుడులో రెండు మూడు మాట్లు మెటికలు విరవకనూపోలేదు.

రోగి ఇక అవసరం లేదని పురోహితులు శెల వివ్వటంతో నలుగురు పట్టి ఆమెను మళ్ళీ గదిలోకి తీసుకొనివెళ్ళి మృత్యువు ఒళ్ళో పడుకోబెట్టారు. నేతిపాలు చూసుకొంది—తన కొడుకును రోగి. ఆకర్శించిన పెదవులపై మళ్ళీ అదే మందహాసం నీరసంగా గోచరించింది.

రామమ్మ ఇప్పుడు పూర్తిగా అక్కయ్య ఇంట్లోనే మకాం వేసింది. లక్ష్మి ఇంటనున్నంతవరకూ ఒక కంటే కాదు, రెండు కళ్ళూ కూడా కనిపెట్టి ఉండాలని ఆమెకు తెలుసు-“పిన్నీ” అని లక్ష్మి పిలుస్తుంది; “అమ్మాయి” అని రామమ్మ పిలుస్తుంది. ఈ పిలుపుల ఆప్యాయత చాటున తోక తొక్కిన తాచులు బుస్సుమంటున్నయ్.

దత్తుడిచుట్టూ వేలంవెర్రిగా తిరుగుతున్న తన పెద్దకుర్రవాడిని రెండు అంటించింది లక్ష్మి. దరిద్రుడు; తన ఇంటికి శని. దత్తుడై పిల్లజమీందారవవలసింది, ఇవ్వాళ వట్టి పప్పుఅన్నం తినే గురదృష్టానికే నోచుకున్నాడు. బయలుదేరేముందు వాడి నెన్నిసార్లో తను గుండెకు హత్తుకుంది. ఇప్పుడు వాడి మొహం గూస్తుంటే, అరికాలిమంట నెత్తికెక్కుతోంది.

పైగా వచ్చిన చిల్లరమల్లర చుట్టాలూ ఎవరికివారు చిన్నవీ, పెద్దవీ మూటలను పెట్టెల్లో, పరుపుచుట్టల్లో కుక్కి వరస వరసగా వెళ్ళిపోయారు. కొద్దిమంది బంధుగులు మటుకే ఇంకా ఉన్నారు.

నిశిరాత్రి దాటింది. దీపంఒకటి సావిట్లో కునికిపాట్లు పడుతోంది. గోడమీద ఎదో నీడపడ్డది. చుట్టం ఒకామె మెల్లగా లేచి, పెట్టెల మూలకువెళ్ళి కనుపించిన నాలుగు దుప్పట్లు గభుక్కున చేత జిక్కించుకొని, ఒక అంగలో పక్కలోదూరి గుర్రుకొట్టటం ఆరంభించింది. మిగతావాళ్లు ఎక్కడ చూస్తారో అని ఆవిడ తాపత్రయం. కాని, తనకురాని నిద్ర మిగతావాళ్ళకు మటుకు ఎలా వస్తుంది?

అయినా లక్ష్మికిలాంటి క్షుద్రమైన వాటిపై ఆసక్తిలేదు. మెల్లగాలేచి అడుగులో అడుగు వేసుకుంటూ మూల గదిలోకి వెళ్ళింది. ఆ గదిలో వంట అది చూస్తున్న ముసలిచుట్టం వెండిగిన్నెలు, కంచాలు, పాత్రసామగ్రి కాపలాకాస్తూ మైమఱచింది. బుడ్డిదీపాన్ని ఉఫ్ఫన ఊది తన పని ఆరంభించింది లక్ష్మి.

ఏదో చప్పుడవగానే రామమ్మ పెట్టెల గదిలోకి వెళ్ళి, పైపెట్టె కింద ఉండటం చూసి అక్కడే పడుకుంది ఊరికే కళ్లు మూసి.

గాఢ నిద్రలో ఉన్న పనిమనిషి కాళ్ళ

(47-వ పేజీ చూడండి)

డాంటే విషయంలో తనిఖీ ఆఫీసరు తనమాట నిలబెట్టు కున్నాడు. రిజిష్టరు తెప్పించి చూశాడు. అందులో ఇలా వుంది:-

ఎడ్మండ్ డాంటే: బోనపార్టిస్ట్. దౌర్జన్యపరుడు. ఎల్బానించి నెపోలియన్ తిరిగిరావడానికి తోడ్పడ్డాడు. దిట్టమైన గస్తీతో, రహస్య ప్రదేశంలో నిర్బంధించాలి.

రిజిష్టర్‌లో మిగతా వాక్యాల దస్తూరికీ, ఈ వాక్యాల దస్తూరికీ వ్యత్యాసం కనిపించింది. అంటే డాంటేని నిర్బంధంలోకి తీసుకొచ్చిన తరవాత ఇది వ్రాశారన్నమాట. నేరం తోసివెయ్యగలిగింది కాదు. అందువల్ల దానికింద తనిఖీ ఆఫీసరు "ఇంకేం చేసేది లేదు." అని వ్రాశాడు.

ఈ దేవత దర్శనంతో డాంటేకి ఆశ పుట్టింది. నిర్బంధంలో ఉన్నందువల్ల ఇదివరలో రోజులలెక్క మరిచిపోయాడు. తనిఖీ ఆఫీసరు వచ్చి తేదీ చెప్పివెళ్లాడు. డాంటే అది మర్చిపోలేదు. గోడమైన సున్నంతో వ్రాశాడు: "1816 జూలై 30" ఆతరవాత ప్రతిరోజూ ఒక్కొక్క గీత గీసేవాడు. రోజులుగడిచాయి. వారాలు గడిచాయి. మాసాలు గడిచాయి. ఇంకా డాంటే నిరీక్షిస్తూనే ఉన్నాడు. పదిహేనురోజుల్లో తనకి ముక్తి వస్తుందని మొదట లెక్కవేసుకున్నాడు. తనిఖీ ఆఫీసరు ఎంత అశ్రద్ధతో ఉన్నా, కనీసం పదిహేను రోజుల్లోనైనా పని నెరవేరక పోదనుకున్నాడు. పదిహేను రోజులు గడిచిపోయినప్పుడు, ఆఫీసరు పారిస్ వెళ్ళేవరకూ ఏమీ చెయ్యలేడుకదా అనుకున్నాడు. కారాగారాల తనిఖీ అంతా పూర్తయితేకాని పారిస్ వెళ్లడు. అది ఒకటి, రెండు మాసాలు పట్టవచ్చును. అందువల్ల ఈమారు మూడు మాసాలు గడువు కట్టాడు. మూడు మాసాలూ గడిచాయి. అప్పుడింకొక యోచన తట్టింది. ఈమారు ఆరు మాసాలుగడువు పెట్టుకున్నాడు. అదికూడా గడిచిపోయిన తరవాత లెక్క చూసుకున్నాడు. అతనిప్పటికి పదిన్నర మాసాలనించి వేచి ఉన్నాడు. ఈ పదిన్నర మాసాల్లోనూ అతని జీవితంలో ఎటువంటి మార్పూ లేదు. ఉపశమనం ఇవ్వగల వార్తేదీ అతనికందలేదు. జైలర్‌ని ఎన్నిసార్లడిగినా మౌనంగానే ఉన్నాడు.

డాంటే తనకి మతి పోలేదుకదా అని అనుమానించాడు. తన ఆశకి ఆధారమైన ఆ విషయం కేవలం తన భ్రమాకల్పన కాదుగదా? దేవతవలె బందిఖానాలోకి వచ్చిన ఆవ్యక్తి, స్వప్నంలో చూసిన రూపం కాదుగదా?

ఏడాది అనంతరం కొత్త గవర్నరొచ్చాడు. అతనికి ఖైదీలందరి పేర్లూ తెలుసుకోడం కష్టం. అందువల్ల ఖైదీల నంబర్లు మాత్రమే తెలుసుకున్నాడు. నిర్భాగ్యుడైన ఆ యువకుని పేరు ఎడ్మండ్ డాంటే అన్న విషయం విస్మరించబడింది. అతని నంబరు 34. ★

# బలగం

(23-వ పేజీ తరువాయి)

కేమో తగలగా ఉలిక్కిపడిలేచింది. దీపం తగ్గి వెలుగుతోంది. లేచి హెచ్చు జేసింది. రామమ్మగారూ లేదు; లక్ష్మి లేదు. తనొక్కత్తే ఉంది రోగి గదిలో. ఉక్కపోస్తుందని సావిట్లో పడుకున్నారేమో అనుకొని రోగికేసి చూసింది.

చూడంగానే కంగారుపడ్డది. కాళ్లు బిగదీసుకుంటున్నయ్; చేతివేళ్లు కొంకర్లు పోతున్నయ్.

"అమ్మగారూ!" అని ముఖంలో ముఖం పెట్టి పిలిచింది. పళ్ళు కొరుక్కుంటున్నయ్.

దాసీది రెప్పలు తెరచింది. కాని, అవి వెంటనే మూసుకున్నయ్.

దాసీదాని గుండె దడదడ కొట్టుకుంది. పాతికేళ్లనుంచీ తను పనిచేస్తున్న యజమానురాలు. ఎప్పుడూ కడుపులో పెట్టుకొని చూసుకునేది.

"రామమ్మగారూ!" అని పిలిచింది.

జవాబురాలేదు. సావిట్లోంచి గుర్రులు వినబడుతున్నయ్.

"లక్ష్మమ్మగారూ!" అని పిలిచింది.

జవాబురాలేదు.

"అంతా అయిపోయింది" అని అఱచింది.

వసారాలో పడుకున్న యజమాని కంగారుగా లేచాడు. బజారులో వీధి కుక్క చంద్రుడిని చూసి అఱుస్తోంది. యజమానురాలి మృతశరీరంపై చీమలు పాకుతున్నయ్. కాళ్లకుపడ్డ గాయాలపై దోమలు ముసురుకుంటున్నయ్.

అవతల ఆమె ఆస్తిపాస్తులపై ముసురుకుంటున్న చుట్టపక్కాలు, లక్ష్మి, రామమ్మ గాఢనిద్రల్లోంచి లేచి, క్షణం సేపులో ఇల్లంతా ఎగిరేట్టు పెడబొబ్బలు పెట్టారు.

ముసిలిదాసీది చీమల్ని చేతులతో తోలేస్తూ, దోమల్ని తోలుతూ, ఎవరో ఇచ్చిన కర్పూరం చుట్టూ చల్లుతోంది. మెల్లగా ఆ శవపు తలవద్ద ఎవ్వరో దీపం వెలిగించారు. రామమ్మకు, లక్ష్మికి ఆ దీపపు వెలుతురులో క్రమేపి, మూగవడిన పెదవులపై నీరసంగా, స్పష్టాస్పష్టంగా అదే పూర్వ మందహాసం కనబడుతోంది.

చనిపోయిన ఇల్లాలుకు దినవారాలు బ్రహ్మాండంగా జరిగినయ్. ఊర్లో అంతా ప్రశంసించారు. "ఆమె కేమమ్మ...బోలెడంత బలగం. లక్ష్మి కన్న కూతురు కన్న ఎక్కువ. పాపం ఎలా నడుంకట్టుకొని నిర్వహించింది చాకిరి! సయాన చెల్లెలు కాకపోయినా పాపం రామమ్మ స్వంత తోబుట్టువులా తోడికోడలుకు ఉపచారం చేసింది. దత్తతకూడా చెసుకోటంతో దేవుడు వెంటనే స్వర్గద్వారాలు తెరచాడు ఆవిడకేం...బోలెడంత బలగం." ★


## శ్రీమద్భగవద్గీత

వ్యాఖ్యాత: శ్రీ కాశీనాధుని నాగేశ్వరరావు

పంచమ ముద్రణము : వెల రూ 4-0-0

(ప్యాకింగు, పోస్టేజి రూ 0-9-0)

ఆంధ్రగ్రంథమాల.